...స్తకాల మీద గీతలు
జరగొచ్చు. వెళ్ళే
కనబడక పోయేసరికి
పం వాళ్ళమీద వాళ్ళకే
వుతుంది. దొరకలేదనే
ంతెలు ఎంత వేగంగా
ఆ బాధ అనుభవించిన
.

...లాటి సంఘటనలు కొన్ని
ప్రతి ఇంట్లోనూ జరుగు
లో త్రిగా తొందరయితే
సమాపతి" అనుకొంటూ
ంట్లోవున్న ఆడా, మగా,
కనో, వుద్యోగాలకనో
ళ్ళే అయితే ఇంట్లో ఎంత
వున్నా చూసేవాళ్ళు అర్థం
కాని చిన్న సంసారాలతో
కూడా భర్త ఆఫీసుకు
రామాయణంలో ఏమేమి
లు మనం "మిస్" అయి
అనే తొందరలో ఇంట్లో
క్కలేనా సర్దకుండా పొరు
ారు. మళ్ళీ తర్వాత తిరిగి వచ్చే
గిరారు. అప్పుడొచ్చి ఏదో
నిపోయిన వాళ్ళల్లా పోజు
ప్రవేశిస్తుంటారు. ఇంటి విష
గా శ్రద్ధవహించి రోజూ
ర్దుకొంటుంటే ఇంట్లోవుండే
వచ్చే వాళ్ళకి కూడా సుఖంగా

...లు, ప్రషర్ కుక్కర్లు కొను
వాళ్ళ వదిరూపాయలు పెట్టి
ట్టుకొనుక్కోటానికి ఇష్టపడరు.
అవాలు, మొంతులు ఎక్క
వెతుక్కోటం ప్రారంభిస్తారు.
యాల్లో గృహిణులు కొద్దిగా
అన్నీ డబ్బాల్లో వేసుకొని
సుకొంటే రోజూ తడుముకో
ా వోయిగా వుంటుంది.

...లో అప్పటికి వసై పోతుంది కదాని
...వస్తువు ఎక్కడో అక్కడ వడేసి

తరువాత గంటల తరబడి వెతుక్కోవటం కన్నా, అవసరానికి తీసిన వస్తువు తిరిగి యథాస్థానంలో పెట్టేసే అలవాటు కొంచెం కష్టపడి చేసుకొంటే ఇల్లంతా చిందర వందరగా వుండకుండా శుభ్రంగా కనిపిస్తుంది. ఇంట్లోవున్న ప్రతి వస్తువుకూ పెట్టుకోటానికి ఓ స్థలం, ఆ స్థలంలోనే ఆ వస్తువు వుండటం చాలా ముఖ్యం. అందుకోసమే పెద్దలు "ఇంటికి అందము క్రమము," అన్నారు. ఎక్కడ ఏది వుండాలో అక్కడ ఆ వస్తువుల్ని పెట్టు కోటంవల్ల ఇంటికి అందం రావటమే కాకుండా ఇల్లాలికి పని సులువు కూడా

---

**సూర్యారావు:** అనేక సమస్యలతో ఇరుకుపోతున్నాను సార్. ఎవ రైనా పరిష్కరించిపెడితే వంద రూపాయలిచ్చేస్తాను.

**రామారావు:** నే పరిష్కరిస్తా లేవోయ్ ముందు వంద ఇలా పడేయ్.

**సూర్యం:** సరేమరుండీ వంద ఎలా సంపాయించాలా అన్న సమస్యను పరిష్కరించు

---

కలుగుతుంది. తమాషా ఏమిటంటే ఇంట్లో ఎవరి మటుకు వాళ్ళు" మనం సరిగ్గానే పెడుతున్నాం. అన్నయ తీసుకొచ్చి పడే సేడు"—అని చెల్లాయి; "అమ్మ పడేసిందని" పిల్లలు, "పిల్లలు పడేసేరని" తల్లి దండ్రులు అనుకోవటం పరిపాటి. అలాగని ఎవరి మటుకు వాళ్ళు సరిపెట్టుకోటం కాకుండా ఇంట్లో వుండే ప్రతి వ్యక్తీ కూడా బాధ్యత వహించి ఇవినం ఎవరి సామాన్లు వాళ్ళు సరిగ్గా పెట్టుకొంటే ఇల్లు చక్కగా కనబడు తుంది. అవసరమైన వస్తువు సమయానికి దొరికి ఇంట్లోవాళ్ళ కార్యక్రమాలు సరా లంలో జరిగి ఆనందంగానూ వుంటారు. ✦

---

## యుగ సంకేతం

—మాదిరాజు రంగారావు

నిరాశలో మేల్కొంటాను
ఆశతో జయిస్తాను
నేనీ యుగ సంకేతాన్ని.
పగలు చెమటలో తడిసి
రాత్రి అలసట శ్రమ్మిన
ఈ ప్రపంచ కత్య రేఖను
దీపమై వెలుగుతాను గుండెలో
తోరణమై వ్రేలుతాను తలపై
అణువణువున నర్తించే శక్తిని.
బొగ్గును రగుల్చుతాను
మట్టిలో ప్రాణం తెస్తాను
నేను జీవన సంగీతాన్ని.
నాకు దుఃఖం లేదు
నేను పుట్టినప్పుడు
తీరికా ఓపికా ఉంది
విషాద శ్రుతి వినడానికి.
నాకు తృప్తి ఉంది
నేను చేసేపనిలో
ఆరని అగ్ని ఉంది
దీపం వెలిగించడానికి.
ఈనాటి అశాంతి ఆక్రందంలో
రేపటి అభ్యుదయం కోసం
అగ్నినై మేల్కొంటాను
వర్షమై బ్రతుకుతాను.
చంద్రునిపై సోదర మానవుడు
ఆర్మ్‌స్ట్రాంగ్ అడుగు మోపినతక్షణం
గంతువేసిన యుగ ప్రభాతాన్ని.
ఒకే ఒక మహా హృదయమై
స్పందించిన సర్వ ప్రపంచం
బింబించే టి. వి యంత్రాన్ని.
నిరాశను ఎరువు చేసి
విశ్వాసం పండిస్తాను
నేనీయుగ సంకేతాన్ని
నిరాశలో మేల్కొంటాను
ఆశతో జయిస్తాను
నేనీ యుగసంకేతాన్ని